---

# కలుషపు చీకటి గలుగగను

కలుషపు చీకటి గలుగగను వెలుగు లోకముల వెలసినయట్లు ||పల్లవి||

మునుకొని పాతకములు గలుగగబో జనులకు బుణ్యము

చవులాయ ఇనుము గలుగగా ఇందరి యెదిటికి కనకము ప్రమోదకరమైనట్లు ||కలు||

జగములోపల విషము గలుగగబో మిగులగ నమృతము

మేలాయ వగవు గలుగగా వడి సంతోషం బగపడుటిందరి కబ్బురమాయ ||కలు||

బహుదైవంబుల ప్రపంచవిదులబో మహిమల శ్రీహరి మనసాయ

విహగ గమనుడగు వెంకటేశ్వరుడు ఇహమియ్యగ బరమిచ్చైనట్లు ||కలు||

www.telugulyrics.org